# ఆం.ప్ర. స్టేట్ ఓపెన్ స్కూల్ వార్తాసందర్శిని

# A.P. State Open School News Bulletin

**Volume : 1** | **September 2012** | **Bulletin**


1. సంచాలకులు - ఓపెన్‌స్కూల్ - సందేశం
2. పరీక్షా ఫలితాల విడుదల
3. ఓపెన్ స్కూల్ విజయగాథలు
4. A.I కోఆర్డినేటర్లకు ఓరియెంటేషన్
5. విద్యా పక్షోత్సవాల్లో ఓపెన్ స్కూల్ కార్యక్రమాలు
6. వృత్తి విద్యాకోర్సులు - APOSS
7. ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు
8. PCP ల షెడ్యూల్ (2012-13)
9. అభ్యాసకులను ప్రోత్సహించే దారిలో
10. పరీక్షల తేదీలు (2011-12 అక్టోబర్ / నవంబర్)


## సంచాలకులు : APOSS, Hyd సందేశం

### నూతనపంథాలో ఓపెన్ స్కూల్-హైద్రాబాద్, ఆం.ప్ర.



1991లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (APOSS) ను ఏర్పరచి సార్వత్రిక విద్యా విధానాన్ని అమల్లోకి తెచ్చి బడి బయట ఉన్నవారికి విద్యా అవకాశాన్ని కల్పించింది. ఈ విధానం ద్వారా బడి బయట ఉన్న పిల్లలకు, వయోజనులకు పలు అవకాశాలు కల్పించిన ఓపెన్‌స్కూల్, 2008-09 సంవత్సరంలో SSC (APOSS) ను ప్రారంభించి, ఇప్పటివరకు సుమారు 3 లక్షల మందికి నమోదు కల్పించగా, లక్షాయాభై వేల మందికి పైగా ఉత్తీర్ణులైనారు. SSCతో పాటు, అభ్యాసకులకు ఇంటర్మీడియట్ కోర్సును చదివే అవకాశం కల్పించడం వల్ల మరికొన్ని అవకాశాలు పొందగలుగుతారనే లక్ష్యంతో, ఆం.ప్ర. ప్రభుత్వం APOSS ద్వారా సార్వత్రిక దూరవిద్యా విధానంలో (2010-11 బ్యాచ్‌కు వర్తించేలా) 2010లో ఇంటర్మీడియట్‌ను ప్రారంభించింది. 2010-11లో లక్ష మంది ఇంటర్మీడియట్ (APOSS)లో నమోదు కాగా, 43,586 మంది ఉత్తీర్ణులైనారు.

విద్యా, ఉపాధి, సామాజిక చైతన్యం లక్ష్యంగా సాగుతున్న ఓపెన్ స్కూల్ - ఎప్పటికప్పుడు సామాజిక పురోగమనం కోసం-వృత్తి విద్యను SSC/Inter (APOSS) లో Group C గానే కాకుండా, ఈ విద్యా సంవత్సరం నుండి ప్రత్యేక కోర్సుగా కూడా ప్రారంభించింది. వృత్తి విద్యలో నైపుణ్యం కలిగి సర్టిఫికెట్ లేని అనుభవజ్ఞుల కోసం వృత్తి విద్యా నైపుణ్య సర్టిఫికెట్ కోర్సులను అందిస్తుంది.

నమోదులో, సబ్జెక్‌లో వెసులుబాటును, పలు అవకాశాలను కల్పిస్తున్న APOSS, 14 సంవత్సరాలు నిండి బడికి దూరమయిన వారి కోసం - OBE -బేసిక్ విద్యా విధానం ద్వారా 8వ తరగతిని కూడా ఈ సంవత్సరం ప్రారంభించింది.


ఆధునిక విజ్ఞాన సమాజంలో విద్యావంతులుగా మారడానికి నూతన పంథాలో ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న ఓపెన్‌స్కూల్‌ను సద్వినియోగం చేసుకొని, జీవితంలో పురోగమనాన్ని సాధించాలని కోరుకుంటూ, అభ్యాసకులను స్వాగతిస్తున్నాం.



**చిత్తూరుజిల్లా తిరుపతిలో విద్యాపక్షోత్సవాల్లో పాల్గొని ఓపెన్‌స్కూల్ క్యాంపును పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు మరియు మంత్రివర్యులు డి.కె. అరుణ, పార్థసారథిగార్లు తదితరులు.**

## "ఓపెన్ స్కూల్ టెన్త్" "ఇంటర్ మీడియట్" పరీక్షా ఫలితాల విడుదల

ఓపెన్ స్కూల్ సొసైటీ, హైద్రాబాద్ వారు ఏప్రిల్ 2012లో నిర్వహించిన టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షాఫలితాలను, ప్రాథమిక విద్యా శాఖ, ఓపెన్ స్కూల్ మంత్రివర్యులు డా॥ S. శైలజా నాథ్‌గారు July 1, 2012 న విడుదల చేశారు. పదవ తరగతి పరీక్షల్లో 63.29 శాతం, ఇంటర్మీడియట్‌లో 57.9 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. టెన్త్‌లో 1,12,808 మంది పరీక్ష రాయగా 71,399 మంది పాసయ్యారు. ఇంటర్‌లో 93,764 మంది పరీక్షలకు హాజరుకాగా 43,586 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల విడుదల సందర్భంగా మంత్రి శైలజానాథ్ గారు మాట్లాడుతూ రెగ్యులర్ పాఠశాలకు సమాంతరంగా ఓపెన్ స్కూళ్లు ఎదిగేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. చదువుకోవల్సిన వయస్సులో పలు కారణాలతో పాఠశాలలకు వెళ్లలేనివారికి, ఉద్యోగ, ఇతరవృత్తుల్లో ప్రవేశించిన వారికి ఈ ఓపెన్‌స్కూళ్లు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. అనంతరం 2012-13 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల ప్రాస్పెక్టస్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డిగారు మాట్లాడుతూ ఓపెన్‌స్కూల్ విధానం గురించి వివరించారు.



**April / May 2012 లో నిర్వహించిన SSC & ఇంటర్మీడియట్ (APOSS) పరీక్షా ఫలితాలను విడుదల చేస్తున్న మంత్రివర్యులు డా॥ శైలజానాథ్‌గారు, డైరెక్టర్ A. సత్యనారాయణరెడ్డి గారు, జాయింట్ డైరెక్టర్ కృష్ణారావు గారు తదితరులు.**


**సంపాదక మండలి**

**శ్రీ సత్యనారాయణ రెడ్డి,** సంచాలకులు

**శ్రీ కృష్ణారావు,** సంయుక్త సంచాలకులు

**డా॥ కె. సౌభాగ్యవతి** | **ఆర్. వెంకటేశ్వరరావు** | **టి. ఓబులేష్**

**డి. నరసింహమూర్తి** | **సి. పద్మజ** | **జి. శారద**

**సంపాదకులు**

**డా॥ బి. సుజాత**


"మనిషిలోని అత్యున్నత శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను బహిర్గతం చేయడమే విద్య" - గాంధీజీ

# జిల్లాలో APOSS కో ఆర్డినేటర్లకు ఒకరోజు "ఓరియేంటేషన్ కార్యక్రమము"




అనంతపూర్ జిల్లాలో నిర్వహించిన సమావేశంలో గౌ॥ మంత్రివర్యులు శైలజానాథ్‌గారు ఓరియెంటేషన్‌లో పాల్గొని సందేశాన్నిస్తున్న దృశ్యం.



మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో పాల్గొని సందేశానిస్తున్న జె.డి.

**2012-13** విద్యాపీఠం, APOSS నిర్వహిస్తున్న SSC, ఇంటర్మీడియట్, OBE - 8వ తరగతి మరియు వృత్తి విద్యాకోర్సులపై అవగాహన అభ్యాసకుల నమోదు, A.I/PCP APOSS విధి విధానాలను వివరించారు. జిల్లాల్లోని A.I కో ఆర్డినేటర్లు, Asst కో ఆర్డినేటర్లు పాల్గొని APOSS - A.I/PCP ల నిర్వహణ, నూతన కోర్సుల పై అవగాహన, 2012-13 అకడమిక్ సంవత్సరానికై నమోదు మొ॥న అంశాలపై చర్చించారు. అభ్యాసకులు తరచుగా ఎదుర్కొంటున్న సమస్యలపై సందేహాలను వెలిబుచ్చగా పరిష్కార మార్గాలు సూచించబడ్డాయి.


### నల్లగొండ జిల్లాలో ఓరియెంటేషన్ కార్యక్రమం





ఓరియేంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న A.I కో ఆర్డినేటర్లు

### ఎం.సెట్‌లో ర్యాంకులు పొందినవారు



సయ్యద్ అబ్దుల్ రహీం



శ్రీనివాస్ బాబు హైదరాబాద్

### APOSS ఇంటర్మీడియట్ పూర్తిచేసి DIETCET లో రాంకు పొందినవారు.



ఎస్. శ్రీనివాస్ S/o సత్తయ్య



వి. వినయ్ S/o ప్రభు

# ఓపెన్‌స్కూల్ విజయగాథలు

ఓపెన్‌స్కూల్ విద్యావిధానంలో ఆణిముత్యాలు ఎన్నో ప్రపంచానికి పరిచయమయ్యాయి అనడంలో అతిశయోక్తిలేదు. ఎన్నో కారణాలతో చదువును మానివేసిన యువతీ, యువకులు. మహిళలు, పురుషులు, పలు రంగాల్లో పనిచేస్తున్నవారు, ఓపెన్‌స్కూల్ విధానంలో తమ చదువును కొనసాగిస్తున్నారు. ఆం.ప్ర.ప్రభుత్వం అందించిన ఈ విధానాన్ని ఆం.ప్ర. ఓపెన్ స్కూల్, హైదరాబాద్ విజయవంతంగా ముందుకు కొనసాగిస్తున్నది. ఈ విధానంలో OBE-8వ తరగతి, వృత్తి విద్యాకోర్సు (APOSS) లో నూతనంగా ఈ విద్యా సం॥రం ఊపిరి పోసుకొని అభ్యాసకులకు అందు బాటులోకి వచ్చాయి. 2008-09 నుండి SSC; 2010-11 నుండి ఇంటర్మీడియట్ (APOSS) కోర్సులకు రాష్ట్రవ్యాప్తంగా మంచి నమోదుతో పాటు, పరీక్షల్లో విశేష ఫలితాలు కూడా లభించాయి. అయితే ఓపెన్‌స్కూల్ అభ్యాసకుల్లో కొందరు ఉద్యోగులు, ఈ కోర్సును పూర్తిచేసి ప్రమోషన్ పొందారు. కొందరు అభ్యాసకులు ఉద్యోగాలను పొందారు. ముఖ్యంగా "మేమూ చదువుకొని SSC / ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ పొందగలిగామన్న ధీమా" పొందిన అభ్యాసకులు ఎందరో. వారిలో వ్యాపారస్థులు, రాజకీయనాయకులు మహిళలు ఉండటం విశేషం. కాలేజీ చదువుకు / ప్రొఫెషనల్ కోర్సుకు దూరమయ్యామనే బాధలో ఉన్న కొంతమంది అభ్యాసకులు ఈ సం॥రం APOSS ఇంటర్మీడియట్ కోర్సును పూర్తి చేసి EAMCET ర్యాంకులు పొందారు. మరికొందరికి DIETCET ర్యాంకులు కూడా వచ్చాయి.

అంతేకాదు రెగ్యులర్ విధానంలో మాదిరిగా జిల్లా ర్యాంకులు పొంది, జిల్లా కలెక్టర్లచే సత్కారం పొందిన వారు కూడా ఉన్నారు. ఓపెన్ స్కూల్ లోని ఒక్కొక్క అభ్యాసకునిది ఒక్కొక్క విజయవంతమైన కథ. ప్రతి అభ్యాసకుడు విజయపథంలో సాగుతున్నట్లుగా భావించినా రహదారిలోని మైలురాళ్ళుగా ఓపెన్‌స్కూల్‌కు నిల్చినవారు కూడా కొందరు ఉన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని కొన్ని విజయగాథలు చూద్దాం

### I. వినోద్ రత్నాకర్, నల్లగొండ



నాపేరు కె. వినోద్‌రత్నాకర్ నేను మా కుటుంబం పరిస్థితులు అనుకులించనందున ఇంటర్మీడియట్ చదువ లేకపోయాను. అంతేకాదు ఉద్యోగంలో ఉన్న మానాన్న గారు మరణించినందున కుటుంబ బాధ్యత కూడా తీసుకో వలసివచ్చింది. ఆ సమయంలో ఓపెన్‌స్కూల్ విధానంలో కాలేజి చదువుకోవచ్చని పత్రికలో చూశాను. 2010-11 విద్యా సంవత్స రంలో భువనగిరి స్టడీసెంటర్‌నందు ఓపెన్‌స్కూల్ ఇంటర్మీడియట్ కోర్సులో చేరి, పరీక్షకు హాజరయ్యాను. మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాను. ఇంటర్మీడియట్ అర్హత వచ్చినందున ప్రస్తుతం నేను మానాన్నగారి ఉద్యోగస్థానంలో డి.ఇ.ఓ కార్యాలయం నల్లగొండ నందు జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం పొందాను. ప్రభుత్వం ఓపెన్‌స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ ప్రారంభించినందుకు కృతజ్ఞతలు.

### II. పేరు : జి. కొండాజీరాజ్, హైదరాబాద్.



నాపేరు జి. కొండాజీరాజ్, మా కుటుంబ పరిస్థితులు వల్ల నేను చదువును కొనసాగించలేకపోయాను. జనతా హైస్కూల్ చిక్కడపల్లి, హైదరాబాద్ స్టడీ సెంటర్‌లో 10వ తరగతిలో చేరి తరగతులకు హాజరయ్యాను. 2010-11 పరీక్షలో పాస్ అయ్యాను. ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 'హోమ్ గార్డు' ఉద్యోగానికి అప్లైచేశాను. సెలెక్ట్ అయ్యాను.ప్రస్తుతం హోమ్ గార్డుగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాను.

### III. పేరు : ఉస్కెబాయి లక్ష్మి, పటాన్‌చెరువు



నాపేరు ఉస్కెబాయిలక్ష్మి. మాది మెదక్ జిల్లా పటాన్‌చెరువు మండంలోని క్యాసారం గ్రామం. విధివశాత్తు నాభర్త చనిపోగా మాకుటుంబం కష్టాల పాలైంది. నాభర్త పనిచేసే Ordance ఫ్యాక్టరీవాళ్ళు నాకు హైస్కూల్ చదువులేదని టెంపరరీగా ఉద్యోగం ఇచ్చారు. APOSS ద్వారా SSC పూర్తిచేయవచ్చునని తెలుసుకొన్న ZPHS, UDF సహకారంలో SSC లో నమోదై పాసయ్యాను. ప్రస్తుతం Ordance Factory లో Temporary Job నుండి పర్మినెంట్ అయ్యాను.

# విద్యాపక్షోత్సవాలు : 9-7-2012 నుండి : విద్యాపక్షోత్సవాలలో భాగంగా జిల్లాలో - (APOSS) కొన్ని కార్యక్రమాలను నిర్వహించింది



ప్రకాశం జిల్లాలో కేంద్రమానవవనరుల శాఖామంత్రి గౌ॥ పురందరేశ్వరి గారు APOSS అభ్యాసకులకు పుస్తకాలు పంపిణి చేస్తున్న చిత్రం



విద్యాపక్షోత్సవాలలో ఆదిలాబాద్ జిల్లాలో పాల్గొని అభ్యాసకులతో చర్చిస్తున్న డైరెక్టర్

## ఆన్‌లైన్‌లో నమోదు

APOSS ఆం.ప్ర. కోర్సుల్లో అభ్యాసకుల నమోదును, అభ్యాసకుల డేటా వివరాలను అందు బాటులోకి తేవడం కోసం, ఈ అకాడమిక్ సం॥రం 2012-13 నుండి 'ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్' (నమోదు)ను ప్రారంభించింది. అభ్యాసకులు నమోదు అవుతున్న A.I(APOSS) కేంద్రపు కోఆర్డినేటర్ ద్వారా అభ్యాసకులు ఆన్‌లైన్‌లో అడ్మిషన్ అవుతారు. వచ్చే సం॥రం నుండి అభ్యాసకులు, తామే సొంతంగా ఆన్‌లైన్‌లో నమోదు పొందే అవకాశం కల్పించబడు తుందని డైరక్టర్‌గారు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా నమోదు (అడ్మిషన్) కల్పించడానికి A.I మరియు A.I కోఆర్డినేటర్ల వివరాలను కూడా డేటాబేస్‌లో ఉంచడం విశేషం. ఆన్‌లైన్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే క్రింది హెల్ప్ లైన్‌ను సంప్రదించండి :

**హెల్ప్‌లైన్**
**9346180688**



2012-13 APOSS ప్రాస్పెక్టస్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రివర్యులు డా॥ ఎస్. శైలజానాథ్‌గారు



కడపజిల్లాలో PCP సందర్శనలో APOSS -డైరెక్టర్ A. సత్యనారాయణరెడ్డిగారు

**SSC(APOSS) / ఇంటర్మీడియట్ లు అకాడమిక్ షెడ్యూల్డ్ (2012-2013 సంవత్సరపు)**

| PCP షెడ్యూలు (2012-13) | మొత్తం PCP | ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్స్TMA ను సమర్పించవలసిన తేదీలు |
|---|---|---|
| ఆగష్టు 2012 : 26 | 1 | అసైన్‌మెంట్ - I |
| సెప్టెంబర్ 2012 : 2,8,9,16,23,30 | 6 | 14 అక్టోబర్ 2012 |
| అక్టోబర్ 2012 : 7, 13, 14 | 3 | |
| అక్టోబర్ 2012 : 28 to 31 | ప్రాక్టికల్స్ | |
| నవంబరు 2012 : 10,11,18,25 | 4 | అసైన్‌మెంట్ - II |
| డిసెంబరు 2012 : 2,8,9,16,23,30 | 6 | 30 డిసెంబర్ 2012 |
| జనవరి 2013 : 6,9,10,20,27 | 5 | అసైన్‌మెంట్ - III |
| జనవరి 2013 : 15 to 30 | ప్రాక్టికల్స్ | |
| ఫిబ్రవరి 2013 : 3, 9, 10, 17, 24 | 5 | 24 ఫిబ్రవరి 2013 |
| | 30 | |

**విద్యాపక్షోత్సవాలు**



తిరువూరు ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి గారిచే అభ్యాసకులకు పుస్తకాల పంపిణి - కృష్ణాజిల్లా.



నల్లగొండలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ముక్తేశ్వరరావు



కట్టంగూర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సుజాతాశేఖర్

**APOSS Website**
**www.apopenschool.org**

## APOSS వృత్తివిద్యా కోర్సులు

వృత్తివిద్య వ్యక్తి అభివృద్ధితోపాటు, సమాజానికి అవసరమైన నైపుణ్యాలనందించి, మానవశక్తి లభ్యత, అవసరాలు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుంది. వ్యక్తులలో ఉండే నిక్షిప్త నైపుణ్యాలను గుర్తించి అభిరుచుల కనుగుణంగా సృజనాత్మక శక్తిని వెలికి తీసి సానబెట్టి, ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలు మేళవించిన నైపుణాలలో శిక్షణ నిచ్చేవే APOSS వృత్తి విద్యాకోర్సులు.

- APOSS - SSC / ఇంటర్మీడియట్ అభ్యాసకులు తాము ఎంపిక చేసుకున్న సాధారణ అకాడమిక్ సబ్జెక్టు (4/5)తో పాటు గ్రూపు-సి లో ఒక వృత్తి విద్య కోర్సు సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చు.
- అభ్యాసకుల ప్రవేశస్థాయి అర్హతను బట్టి, వారి ఇష్టాన్నిబట్టి వృత్తి విద్యకోర్సును ప్రత్యేకంగా బేసిక్/అడ్వాన్స్‌డ్ వృత్తివిద్యాసర్టిఫికెట్ కోర్సుగా ఎంపిక చేసుకోవచ్చు.
- ఫీల్డ్‌లో పనిచేసే వారు వృత్తి విద్యా సర్టిఫికెట్ కోర్సును (Basic/ Advanced కోర్సు), వారికి నైపుణ్యంగల వృత్తిలో "Field Professionals Certification / Recognition of Prior learning of the field Professionals గా గుర్తింపు కోసం, సర్టిఫికెట్ పొందడం కోసం APOSS అందిస్తున్న కోర్సుల్లో చేరవచ్చు.

అయితే వృత్తివిద్యా కోర్సులో చేరదలుచుకున్న అభ్యాసకులు Group-C గా కాని, SSC బేసిక్ / అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో వారికి వీలున్న A.I. లో చేరవచ్చు. వారికి VTC /లను APOSS - Hyd వారే కేటాయిస్తారు. SSC & Intermediate, field certificate 49 సబ్జెక్టులు ఉండగా, ఇప్పటివరకు 25 సబ్జెక్టులకు కరిక్యులమ్ వర్క్‌షాపులు నిర్వహించబడినాయి.



మెదక్‌లో ఓరియెంటేషన్ కార్యక్రమంలో భాగంగా వృత్తివిద్యాకోర్సుల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# A.P. OPEN SCHOOL SOCIETY, ANDHRA PRADESH, HYDERABAD SSC & INTERMEDIATE (APOSS)PUBLIC EXAMINATIONS, OCTOBER, 2012
## TIME TABLE

| Day No. | Day | DATE | FORENOON | | | AFTERNOON | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | INTERMEDIATE | SSC | FORENOON | INTERMEDIATE | SSC | AFTERNOON |
| Day - 1 | Tues day | 16-10-2012 | 305-Telugu<br>306-Urdu<br>301-Hindi<br>310-Arabic | 233-Oriya<br>237-Tamil<br>204-Marathi<br>208-Kannada | 09.30 a.m. to 12.30 p.m | All Vocational Subjects Theory | 205- Telugu | 0200 to 05 00 p.m |
| Day - 2 | Wednesday | 17.10.2012 | 302-English | 201-Hindi | 09.30 a.m. to 12.30 p.m | 335 Mass Communication | 202-English | 02.00 to 05.00 p.m |
| Day - 3 | Thursday | 18.10.2012 | 311-Mathematics | 206-Urdu | 09.30 a.m. to 12.30 p.m | 316- Geography | 211-Mathematics | 02.00 to 05.00 p.m |
| Day - 4 | Friday | 19.10.2012 | 312-Physics | 216-Home Science | 09.30 a.m. to 12.30 p.m | 321-Home Science | 212-Science & Technology | 02.00 to 05.00 p.m |
| Day - 5 | Saturday | 20.10.2012 | 313-Chemistry | 222-Psychology | 09.30 a.m to 12.30 p.m | 320-Accountancy | 213-Social Studies | 02.00 to 05.00 p.m |
| Day - 6 | Sunday | 21.10.2012 | 314-Biology | 215-Business Studies | 09.30 a.m to 12.30 p.m | 328-Psychology | 223-Indian Culture& Heritage | 02.00 to 0500 p.m |
| Day - 7 | Tuesday | 23.10.2012 | 315-History | 219- Word Processing(Theory) | 09.30 a.m. to 12.30 p.m.<br>09.30 a.m. to 11.30 a.m (SSC) | 319-Commerce / Business Studies | 214-Econemics | 02.00 to 05.00 p.m |
| Day - 8 | Thursday | 25.10.2012 | 317-Political Science | Vocational Subjects (Theory) | 09.30 a.m. to 12.30 a.m<br>09.30 a.m. to 11.00 a.m (SSC) | 331- Sociology | Vocational Subjects (Practical) | 02.00 to 05.00/06 p.m |
| Day - 9 | Friday | 26.10.2012 | 318-Economics | - | 09.30 a.m. to 12.30 p.m | 332- Painting | 219-Word Processing (Practical) | 02.00 to 05.00 p.m |

DIRECTOR, (APSOS)

# APOSS-OBE 8వ తరగతి

బడి వయస్సులో బడికి దూరమైనవారు 14 సంవత్సరాలు నిండిన వారికోసం APOSS ఈ సంవత్సరం నుండి ఓపెన్ బేసిక్ విద్యా విధానంలో 8వ తరగతిని ప్రారంభించింది. APOSS, A.I. సెంటర్లలో జరిగే ఈ కోర్సులకు అడ్మిషన్ ఫీజులేదు. వారికి సులభమైన, ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకోవచ్చు. అక్టోబర్ 2012 వరకు అడ్మిషన్లకు అవకాశం ఉంది.

## అభ్యాసకులను ప్రోత్సహించేదారిలో

APOSS ద్వారా ప్రారంభించిన మరియు ఇంటర్మీడియట్ కోర్సులను అభ్యాసకులకు అందుబాటులోకి తెచ్చి వారిని ప్రోత్సహించి, విద్యను అందుబాటులోకి తెస్తూ నమోదును సాధించిన A.I. సెంటర్లు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. అత్యధిక నమోదును సాధించడంలో కోఆర్డినేటర్లు, సహాయకోఆర్డినేటర్ల కృషి తప్పనిసరి.





| | | |
|---|---|---|
| **వి. కస్నానాయక్** | **యన్. దేవేందర్** | **మహబూబ్‌భాషా** |
| A.I. కోఆర్డినేటర్ | సహాయ కోఆర్డినేటర్ | కోఆర్డినేటర్ |
| ZPHS, | ZPHS, | S.I.H.H |
| కాంచిరావుపల్లి | కాంచిరావుపల్లి | పులివెందుల |
| మహబూబ్‌నగర్ | మహబూబ్‌నగర్ | వై.ఎస్.ఆర్. కడప |

వివిధ గ్రామాలలోని గ్రామపంచాయతీలు, కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసు, బస్టాండ్ మొదలైన ప్రాంతాలలో పోస్టర్లు, కరపత్రాలు పంచడం ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశాల్లో RMP సమావేశాల్లో, డ్వాక్రా సంఘాల సమావేశాల్లో, ఉపాధ్యాయుల సమావేశాలల్లో పాల్గొని APOSS ద్వారా విద్యావకాశాలు ఎలా కల్పించవచ్చో వివరించనైనది. తద్వారా A.I ను అభ్యాసకులకు అందుబాటులోకి తెస్తూ విద్యావకాశాన్ని కల్పించడం జరిగిందని వారు తెలిపారు.

## సందేహాలు - సమాధానాలు

**1. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అందిస్తున్న SSC మరియు ఇంటర్మీడియట్ కోర్సులకు రెగ్యులర్ కోర్సులతో సమాన అర్హత ఉందా!**

**జవాబు :** APOSS అందజేస్తున్న SSC / ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతా సర్టిఫికెట్లకు ఆం.ప్ర.ప్రభుత్వ గుర్తింపు ఉంది. వీటికి సంబంధించిన G.O లు APOSS ప్రాస్పెక్టస్‌లో ఇవ్వబడినాయి. APOSS ద్వారా అవకాశాలు పొందిన కొందరి గురించి బుల్లెటన్‌లో ఇవ్వబడింది.

**2. APOSS ద్వారా SSC పాసయ్యాను. కాని నా సర్టిఫికెట్‌లో పేరు తప్పుగా వచ్చింది. నాపేరు సరి చేసుకోవాలంటే ఏం చేయాలి.**

**జవాబు :** సర్టిఫికెట్‌లో పేరు కాని, ఇతర వివరాలుకాని తప్పుగా రావడానికి అనేక కారణాలుంటాయి. అభ్యాసకులు ఇచ్చిన సర్టిఫికెట్‌లోని వివరాలు తప్పుగా ఉండవచ్చు/ అభ్యాసకులు అడ్మిషన్ సమయంలో సరియైన వివరాలు ఇవ్వకపోవచ్చు. కాబట్టి అడ్మిషన్ సమయంలోనే జాగ్రత్త పడాలి. కొన్నిసార్లు ప్రింటింగ్ తప్పులు రావచ్చు మరియు A.I నుంచి వచ్చిన వివరాల్లో తప్పులు ఉండవచ్చు. కాబట్టి సర్టిఫికెట్‌లో ఏస్థాయిలో జరిగిన తప్పునైనా సవరించాలంటే సరియైన ఋజువు(Evidence proof) లు పెడుతూ మీ A.I నుంచి జిల్లాకు పంపాలి. వాళ్ళు స్టేట్ ఆఫీస్‌కు పంపిస్తారు. మీరు సమర్పించిన ధృవీకరణలను బట్టి మీ సర్టిఫికెట్‌ను సరిచేయడం జరుగుతుంది.